Navasakti
Vol. 2, no. 8 [i.e. 38]
(Sep. 6, 1939)
Bejavada, 1939

Regd. No. M. 3824

సాలు చందా రు 3	# నవశక్తి	విడి ప్రతి అణా

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపుటం 2 } బుధవారం 6-9-39 బెజవాడ { సంచిక 8

యుద్ధం!

యుద్ధం ప్రారంభమైంది. సెప్టెంబరు 1 వ తేదీ శుక్రవారం ఉదయం యుద్ధం ప్రకటించ కుండానే హిట్లర్ పోలండ్‌పై విరుచుకుపడ్డాడు. "పోలిష్‌వారి ఉన్మాదాన్ని అణచడానికి, దౌర్జన్యానికి దౌర్జన్యం ఉపయోగించడం తప్ప గత్యంతరం లేదు." అని హిట్లర్ తన సైనికులను ఉద్బోధించాడు. సెప్టెంబరు 3 వ తేదీన జర్మనీలోని బ్రిటిషు విదేశ రాయబారి జర్మనీకి ఇలా తెల్పాడు. "11 గంటలలోగా (బ్రిటిష్ స్టాండర్డు టైము. మన టైము 3½ గంటలన్నమాట) జర్మనీ తన సైన్యాలను వెనుకకు మరల్చెదమని సమాధానం రాకపోతే జర్మనీతో యుద్ధం ప్రకటించుతున్నాము." 11 గంటలకు ఎట్టి సమాధానం రాకపోవడంవల్ల యుద్ధం బ్రిటన్ ఫ్రాంసులచే ప్రకటింపబడిందని తెలియజేశాయి.

గత ప్రపంచ మహాయుద్ధం 1914 ఆగస్టు 1 వ తేదీన ప్రారంభమయింది. ఈ సారి 1939 సెప్టెంబర్ 3 వ తేదీన ప్రారంభమయింది. ఆనాడు సెరాజెవో వద్ద. ఆస్ట్రియాయొక్క అర్చిడ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్‌ను హత్య చేశారనే వంకతో ప్రారంభమయింది. ఈ నాడు 'పోలిష్‌వారి ఉన్మాదం అణచడమనే' వంకతో ప్రారంభమయింది. ఆనాడు అగస్టు 4 వ తేదీన యుద్ధం ప్రకటించబడింది. ఈ నాడు సెప్టెంబరు 3 వ తేదీన ప్రకటించబడింది. కాని ఆనాటికీ, ఈ నాటికీ యుద్ధానికి ఒకేకారణం. అది సామ్రాజ్య దోపిడీ సంరక్షణం.

గత మహాయుద్ధములో జర్మనీ వలస దేశాలను కోల్పోయింది. దానివలన మార్కెట్లు పోయింది. మార్కెట్లు లేకపోవడంవలన, వర్తకాభివృద్ధికి మార్గం లేకపోయింది. 1933 లో పెట్టుబడిదారీ విధానం అత్యున్నతదశకు పోయి, తిరిగి మార్కెట్లను సంపాదించడానికి నిరంకుశ నియంతృత్వం అవలంబించింది. ఆ నియంతృత్వ ప్రతినిధియే హిట్లర్. హిట్లర్ పరిపాలనలో, యుద్ధపరిశ్రమలను హెచ్చించి, ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచి, ప్రజాస్వామ్య ప్రభుత్వాలను అదిరించి బెదరించుతూ కొన్నిటిని కాజేశాడు. రైన్‌లాండ్, ఆస్ట్రియా, జెకోస్లోవేకియా, మెమెల్‌లు వశమయాయి. ఇక డాంజిగ్, పోలిష్ కారిడర్లవంతు వచ్చింది. ఇవికూడా సమర్పింపబడితే కాలనీల వంతు వచ్చేది. పైప్రదేశాలు హిట్లర్ వశం కావడానికి బ్రిటన్ ఫ్రాంసుల తోడ్పాటే కారణం. చిన్న చిన్న వాటిని బలియిచ్చి, తమ హక్కులను కాపాడుకోడం ఒకటి, ఆయా దేశాలలో ప్రజాస్వామ్య ఉద్యమాలు పెరిగి విప్లవం రాకుండా చూడడం ఒకటి. సోవియటు రష్యాపై జర్మనీతో కూడా కలసి పోరాడాలని, పైతోడ్పాటుకు కారణం.

ఒకప్రక్క సోవియటుతో రాయబారాలు సల్పుతూనే, మరొకప్రక్క డాంజిగ్‌నూ, పోలిష్‌కారిడర్‌నూ జర్మనీ కప్పగించడానికి ప్రయత్నించింది బ్రిటన్. అలాంటి బ్రిటన్ నేడు వాటి సంరక్షణకోసమే ఎందుకు పోరాడుతున్నది? గత జులై 5 వ తేదిన అంతర్జాతీయ పరిస్థితులను వివరి[illegible] నవశక్తిలో మేమిలా వ్రాశాం.

ఇపుడు బ్రిటన్‌ది పైచేయి. జర్మనీది క్రింది చేయి. డాంజిగ్, పోలిష్ కారిడర్, పోలండ్, రుమేనియా ఇవన్నీ జర్మనీకి అప్పగించితే జర్మనీది పైచేయి. ఇవన్నీ ఇచ్చినా సంతృప్తిపడక జర్మనీ బ్రిటిషు వారి కాలనీలనుకూడ లాగితే బ్రిటన్ సర్వనాశనము. బ్రిటన్‌ది పైచేయిగా ఉండడం జర్మనీ ఇష్టపడదు. జర్మనీది పైచేయిగా ఉండడము బ్రిటన్‌కి ఇష్టము లేదు. ఇష్టము లేకపోవడము అంటే యుద్ధం. యుద్ధఫలితముగా విప్లవాలు రావచ్చు. కాబట్టి మరొక మార్గము చూడాలి. అది ఎలా సాధ్యమవుతుంది? డాంజిగ్‌ను మాత్రమిచ్చి కాలనీలను ఇవ్వకుండా ఉండటం. ఇది నామమాత్రముగా సమానస్థాయి అయినా బ్రిటన్‌దే క్రింది చేయి అనవచ్చు. అయినప్పటికీ, కాలనీలను ముట్టకుండా, జర్మనీ సోవియటు మీద పడటానికి అంగీకరిస్తే, అందుకు బ్రిటన్ అంగీకరిస్తుంది. ఈనాడు డాన్జిగ్‌ను జర్మనీకివ్వడం అంటే అదే షరతుమీద."

కాని కథ అడ్డంతిరిగింది. హిట్లరు రష్యాపై పడటానికి అంగీకరించలేదు. రష్యాను ఇన్నాళ్లనుండి ద్వేషిస్తున్నా, రష్యా సైన్యాలలో వివిధ శాఖల్లోగూఢచారుల పెట్టినా, రష్యా పడిపోలేదు. బలం తగ్గలేదు. అందుకని తన గడ్డి తానుకఱచి ఇటలీ-జపానులతో చేసికొన్న ఒడంబడిక నామమాత్రం చేసి, రష్యాతో నిరాక్రమణ సంధి చేసికొన్నాడు. రష్యాతో సంధిచేసికోడంలో అర్థం ఇది. పోలండ్‌ను జయించాక తర్వాత దెబ్బగొట్టవలసిన దేశం ఏది? బ్రిటిష్ కాలనీలా? రష్యాయా? రష్యాకంటె కాలనీలే సులభమని హిట్లర్ అభిప్రాయపడ్డాడు. అందువల్లనే, డాంజిగ్‌పై సంధి కుదరలేదు. మొట్టమొదట నుండీ, డాంజిగ్, కారిడర్‌లను జర్మనీకి అప్పగించదలచిన బ్రిటన్ యుద్ధం చేయటానికి కారణంకూడా ఇదే. పోలిష్ కారిడర్, డాంజిగ్‌లతో ఆగక, తర్వాత తమ పైన పడతాడనే భయమే బ్రిటన్‌ను యుద్ధానికి దారితీసింది. ఇదే స్పష్టంగా బ్రిటిషుప్రభుత్వం ప్రకటించిన రాయబార చరిత్ర వివరాలలో గోచరమైంది. అగస్టు 25 వ తేదీన సర్ నెవిల్లీ హెండర్సన్‌కు మాటల ద్వారా ఇచ్చిన సందేశంలో హిట్లర్ ఇలా అన్నాడు. "బ్రిటిషు సామ్రాజ్యం కొనసాగడానికి, జర్మన్ సామ్రాజ్యం ఈ షరతుపైన సహాయం చేస్తుంది, ఆ షరతు బ్రిటన్ కాలనీల సమస్యను శాంతియుతంగా పరిష్కరించడమే. దీనికయితే చాలా వ్యవధికూడా ఇస్తాను." కాబట్టి కాలనీల సమస్యయే యుద్ధానికి దారితీసింది.

ఈనాడు యుద్ధానికి కారణం రష్యా-జర్మనీల సంధివలన కాదు — పైగా సోవియటు రష్యాతో సంధి చేసికోడానికి బ్రిటన్ ఫ్రాంసులు నిరాకరించడం. ఈనాడు డాంజిగ్, పోలండులకీగతి పట్టడం రష్యా-జర్మనీ సంధికాదు—పైగా పోలండు తన ప్రదేశంలోకి రష్యన్ సైనికులను రానీయడానికి అంగీకరించకపోవడం. ఈనాడు యుద్ధానికి కారణం, బ్రిటన్ తన కాలనీల రక్షణకై జర్మనీని సోవియటుపై బడమని రెచ్చగొట్టి విఫలతనొందటం.

యుద్ధంలో భవిష్యత్తు, ఏయే శక్తులెట్లు వ్యవహరించుతాయో చెప్పేముందు ఈ వారపుఘటనలను పరిశీలించుదాం. (మిగతా 10 వ పేజీలో)

16 వ ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి మహాసభ, కాకినాడ

[మా విలేఖరి]

తెల్లవారిందో లేదో, కళ్లు నులుముకుంటూ లేచేసరికి ఎక్కడెక్కడా విద్యార్థి ప్రతినిధులు అన్ని ప్రాంతాలనుంచి ఒక ఆరువైమంది షుమారు ఉంటారు, నిశ్శబ్దంగా ఉన్న ప్రతినిధుల బస అంతా కిటకిట లాడిపోయింది.

విషయ నిర్ణయ సభ పన్నెండు గంటలకు (1-9-39)సమావేశమయింది శ్రీకృష్ణాసినిమా హాలులో, హాలంతా "బానిస విద్యావిధానం నశించాలి" "సోవియట్ విద్యా విధానం వర్ధిల్లాలి" ఇంకా అనేక ప్లాకార్డులతో రమ్యంగా అలంకరింపబడింది. శ్రీమేన్ రామలింగయ్య అధ్యక్షస్థానము స్వీకరించుటతో విషయ నిర్ణయ సభ ప్రారంభమయింది. ముఖ్యముగా "యుద్ధం" "జాతీయ నాయకత్వంలోని కలతలు" "విద్యార్థి కార్యక్రమం" మొదలగు వాటిని గురించి చర్చ జరిగింది. వీటన్నిటిని గురించి ముందు మనవి చేస్తాను అత్యవసరమయిన తీర్మానాలు సునాయాసంగా ఆమోదింపబడ్డాయి. అనవసరమైన వాటిమీద వాదోపవాదాలు చెలరేగాయి. విద్యార్థులు ముఖ్య విషయాలను బాగుగా అవగాహన చేసుకొన్నారని, యేదో తమాషాకై తక్కిన వాటిమీద చర్చలు జరిపారని అనుకున్నాను. రెండు గంటలకు ఊరేగింపు నిమిత్తమయి సభ మున్నాటికి వాయిదా వేశారు.

ఊరేగింపు

అనుకొన్న ప్రకారముగా ఊరేగింపు బయలుదేరడానికి తయారయాము. 40 మంది పైగా వాలంటీర్లు ఖాకీ యూనిఫారములో, "స్వేచ్ఛ, శాంతి, అభ్యుదయం" అన్న భుజకీర్తుల (బాడ్జీలు) తగిలించుకొని, నల్గురు నల్గురుగా బారులు తీరి నిలబడ్డారు. ఖద్దరు బోషీలతో బ్యాండుమేళము ముందు నడిచింది. ఎర్రని గుడ్డపై మిలమిల మెరిసే వెండి అక్షరాలతో "పదునారవ ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సమావేశం" అని ముద్దులు మూట గట్టే జండా పట్టుకున్నారు ఇద్దరు వాలంటీర్లు అగ్ర భాగంలో అటూ యిటూ సైనికుల్లా నడుస్తూంటే మధ్య భాగంలో ఐదుమంది విద్యార్థులు విద్యార్థి పతకాలు, ప్లాకార్డులు పట్టుకుని, బయలుదేరారు. మధ్య మధ్య వారు నినాదాలు అరుస్తున్నారు "డిటెన్షనులుపోవాలి" "ఆర్డినెన్సులు పోవాలి" "బానిస విద్యా విధానం నశించాలి" అంటూ. "సామ్రాజ్యవాదం నశించాలి" "విప్లవం వర్ధిల్లాలి" అని మాట మాటకూ అంటున్నారు. విద్యార్థి గీతాలు, యుద్ధ ప్రతికూల గీతాలు కూడా పాడారు.

ఊరేగింపు దాదాపుగా ఫర్లాంగు పొడుగు వ్యాపించింది. ముందువేసే కేకలు వెనక వినపడుటలేదు. కుఱ్ఱవాళ్లు "వందేమాతరం, మంచే రాజ్యం" "విద్యార్థి సంఘాలకుజై" అంటూ ఆకాశం బ్రద్దలయేటట్లు కేకలుపెట్టుతూంటే, పురజనులంతా ముక్కుమీద వేలేసుకుని చూస్తున్నారు. రెండుగంటలసేపు ఊరంతా తిరిగి సాయంత్రం 4-30 గంటలకు పి. ఆర్. కాలేజీ దగ్గరకు చేరాము. గంటసేపు ఎంతో ఓపికపట్టి బారులుతీరి నుంచున్నాము బోసుకోసము నిరీక్షిస్తూ. చెప్పడం మరచాను. మా వెనుక కార్మికుల ఊరేగింపువచ్చి కలిసింది. కార్మిక గీతాలతో, విప్లవ నినాదాలతో, వాలంటీర్ల సద్దు జాట్లతో ఎలాగో గడిపాము. చివరకు యితర నాయకులతో కలిసి బోసు కారుమీదవచ్చారు. రాగానే కమ్యూనిస్టు సెల్యూటు అందరు యిచ్చారు. పూలదండలకు వచ్చినవాళ్ళు మూలంగా తొక్కిడి ఆరంభమయింది. పూలదండల్లో మునిగిపోయిన సుభాషుబోసు విశ్రాంతి తీసుకొనుటకై ఎక్కడికో వెళ్లారు. తొక్కిసలాటతో మేము పరుగెత్తుకొని వెళ్ళాము కాన్ఫరెన్సుకి.

బోసు సంభాషణ వినాలనే ప్రేక్షకుల కుతూహలము ఇంతే కార్యక్రమం సాగనివ్వలేదు హాలంతా పెటపెట లాడిపోతూంది. వాలంటీర్ల సహాయము లేకపోతే హాలు కూలిపోయేదనుకున్నాను. దీనికితోడు ఆంధ్ర రైతాంగ గాయకులు అప్పారావుగారు విప్లవగీతాలు ఘనఘోషంతరాలు బ్రద్దలయేటట్లు పాడారు. కొన్ని నాయకుల సందేశాలు చదవబడ్డాయి. స్వామిసహజానంద్ "ఉక్కు మనుష్యులవలె పోరాటమునకై తయారవవలసినది" అని వ్రాశారు. ఈలోపల బోసువచ్చారు. చిల్లర నాయకులు అందరూ స్టేజిమీద కెక్కుతూంటే "భరించలేనన్నట్లు" మధ్యలో మెట్లువిరిగింది.

బోసు ప్రారంభోపన్యాసం

బోసుగారొక గంటసేపు ప్రారంభోపన్యాసం యిచ్చారు సారాంశమేమిటంటే "విద్యార్థులే భావినాయకులు. విద్యార్థిసంఘాలే తాలింఖానాలు. ఇవి పనికిరావనడం కేవలం మూర్ఖం కొన్ని రెన్నుల మూలాన్ని క్రమశిక్షణ, ఉపన్యాస ధోరణి, తర్కవాదము అభివృద్ధి అవుతాయి.... విద్యార్థుల కనేక యిబ్బందులుంటాయి. ప్రస్తుతము యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని అరికట్టుతూ క్రొత్త ఆర్డినెన్సుల నములు పెట్టారని విన్నాను. (సిగ్గు! సిగ్గు!) విద్యార్థులు దీనినిగురించి ఎక్కువ పోట్లాడినట్లులేదు ఇటువంటి నిర్బంధాలను తీవ్రంగా ఎదిరించవలసి ఉంటుంది....స్వతంత్ర భారతదేశపు ఆర్థికవిధానము (Planned economy) విద్యార్థులు—భావి నాయకులు—ఎక్కువగా సమాజాన్ని పునరుద్ధరించడానికై పాటుపడవలసి ఉంటుంది. అందువలన యిప్పటినుంచీ అన్నీ చదివి, అన్నీ తెలుసుకుని, తమ భావి జాతీయ నిర్మాణ భూమికను తయారు చేసుకోవాలి. దీనికై రాజకీయాలు, వివిధ సిద్ధాంతాలు తెలుసుకోవాలి....వచ్చే స్వతంత్రపోరాటములో సర్వస్వమును అర్పించుటకు సిద్ధపడాలి." ఆ తరువాత చాలాసేపు మంత్రుల ఓర్వేర్య కార్యక్రమాన్ని గురించి, మితవాద ముఠా వైఖరిని గురించి మాట్లాడుతూ, "యుద్ధమేఘాలు ప్రపంచాన్ని ఆవరిస్తూంటే కళ్ళు మూసుకొని మనలో మనము పోట్లాడుకొనుట విచారకరము. మీ బాగోగులు మీరే గమనించి, పాఠము నేర్చుకొనవలసి యున్నది" అంటూ బోసుగారు మహాసభలో ఉపన్యసించారు. ఆహ్వాన సంఘం వారు ఆనాత్రి నాటకము మానివేశారంటే చాలా విచారమయింది. సభికులంతా బోసుతోపాటు లేచారు. వెంటనే విహారంగనవల ఉండుటచే అధ్యక్షోపన్యాసము ఆనాడు జరుగలేదు.

రెండవ రోజు

రెండవరోజున భోజనాలు చేసి ప్రతినిధులంతా సమావేశ మయేసరికి 12 గంటలు అయినది. వక్తృత్వ పోటీ ప్రత్యేక ఒకగంట జరిగినది. "శాంతి, అభ్యుదయము స్వరాజ్యంతో సిద్ధిస్తునా?" అనేది విషయము. పోటీ చేసిన ఉపన్యాసకులు బాగానే మాట్లాడారు. తరువాత విషయనిర్ణయసభ జరిగింది. జనరల్ సమ్మె మీద తీర్మానమిన్నిటిలో ముఖ్యమైనది. తక్కిన తీర్మానములు కొద్దికాలములో ఆమోదింపబడినవి. కాని సెక్రటరీ ఎన్నికలు ప్రతినిధులలో కొంత కలవరము కలిగించుటచే లోపల ఉన్న ప్రతినిధులకంటె, బయటనే చాలామంది గుసగుసలుగా జేరి సంప్రదించుకున్నారు. చివరకు ఎన్నికలు జరిగినాయి. మొదట కొంత సంఘర్షణ జరిగింది. కార్యదర్శిగా నిలబడిన యువకుడు ప్రత్యర్థుల విద్యార్థి ఉద్యమమునకు అపార సేవ చేసిన వారగుటచే వారితో పోటీ ప్రతినిధులకు కొంత సంభ్రమాశ్చర్యములు కలిగించింది. "కాలటింగు" అంటే తెలియనివారు కొంతమంది చేతులు యెత్తి ఒక గంటకాలము మ్రింగివేసిరి. చివరకు సత్యనారాయణశర్మగారు అధికసంఖ్యాకులచే కార్యదర్శిగా ఎన్నుకోబడిరి. ప్రతినిధుల ఆవేశమునూరు వెంటనే చల్లారింది.

పతా కోత్సవం

6 గంటలకు పతాకోత్సవము జరిగింది. కామ్రేడు రంగ్నేకరు, (అఖిలిండియా విద్యార్థి సంఘ జాయింటు సెక్రటరీ) విద్యార్థి పతాకము గూర్చి యీవిధముగా మాట్లాడారు. "జర్మనీలో హిట్లరు ప్రభుత్వము వచ్చినప్పటినుంచీ ఫాసిస్టు దురంతాలు విద్యార్థులను క్రూరముగా ఎదిరించేయసాగాయి. అది చూచి ప్రపంచమందంతటా విద్యార్థి ఉద్యమము "శాంతి, అభ్యుదయం స్వేచ్ఛ" కొరకై జనించింది....ఈపతాకము యొక్క ఎరుపు అంచు, ఎర్రని నక్షత్రము, ప్రపంచమందంతట ఈ ఉద్యమములో త్యాగం చేసి ప్రాణాలర్పించిన చైనా, స్పెయిను విద్యార్థుల రక్తముతో వ్రాయబడినవి.... బానిసదేశము మన దేశములో స్వాతంత్ర్యమునకై విద్యార్థులు పోరాడవలసి యున్నది. ఈవిషయంలో వర్తిస్తుతమింకా పోరాడుతున్న చైనావిద్యార్థులు మనకు మార్గదర్శకులు." ఈ ఉపన్యాసము అంతకుముందే జరిగిన సంఘర్షణల మరిపించి అందరిలో ఉత్సాహము కలిగించింది.

సాయంత్రం ఏడుగంటలయింది. ఆహ్వాన సంఘాధ్యక్షుకు కాలపరిమితి చాలదేమోఅన్నట్లు ముచ్చటగా మూడు మాటల్లో తన ఉపన్యాసం ముగించారు. విద్యార్థి ఉద్యమముయొక్క దినదినాభివృద్ధికై సంతోషము వెలిపుచ్చుతూ, ఈ ఉద్యమము దేశ స్వాతంత్ర్యమునకై అపారమగు సేవ చేయుగాక అని ఆశిస్సు పలికారు.

అధ్యక్షో పన్యాసం

ఆ తరువాత జొన్నలగడ్డ రామలింగయ్యగారి అధ్యక్షోపన్యాసం ప్రారంభమైనది. వారు ఈ విధంగా ఉపన్యసించారు : "కార్మిక కర్షకులలో పనిచేయు నాటోటివారిని మీ రెన్నుకొనుట సామ్రాజ్య ప్రతికూల పోరాటముయొక్క ప్రస్తుతదశను సూచిస్తుంది. .... ప్రపంచమంతా ఫేసిస్టు నిరంకుశత్వంతో కంపించిపోతూంటే చేతులు ముడుచుకొని విద్యార్థులు రాజకీయాలకి దూరంగా ఉండాలట. ఇంటికి నాల్గువైపుల నిప్పంటుకుంటూంటే ఇంటిమధ్య శాంతంగా కూర్చొని సంధ్యావందనం చేయాలట! .... 1857 ... విద్యార్థులలో కలిగింది. అతియవాత ... ఇది విని ప్లీనునుభంగపరంచి అల్లరిచిల్లరకు యీమధ్య కార్యక్రమమా!....100 కి 90 మంది భరించలేని ఖర్చు గల విద్య ఏకేకారమంటే, రాత్రింబవళ్లు చదివి కిష్టాన్ని బుగ్గవేసే డిటెన్షను విధానము పనికి రాదంటే, Black hole, ల్లయుద్ధ ప్రాముఖ్యత 1857 సిపాయీల కలహం, ఇట్టి విషపూరిత గ్రంథాలు చదువుటలో అంటే-ఇవంతా చదివినట్లనిపిస్తుం అట. ఇవన్నీ తీవ్రవాదరాజకీయాలట!.... నేటి విద్యార్థులంతా త్రుళ్లిపోయిన ప్రస్తుత సంఘాన్ని తొలగించి, పోషించి, బానిసత్వానికి, యుద్ధాలకు, దుర్గాలకు తావులేని నూతన సంఘాన్ని నిర్మించుటకు సిద్ధం కావాలి. చివరకు విద్యార్థులు చేయవలసిన కార్యక్రమాన్ని వారు సూచించారు సూత్రప్రాయంగా.

కార్యదర్శి నివేదిక, తరువాత "యుద్ధము" మీద తీర్మానమువచ్చినది. ఉపన్యాసము జరుగుతూంటే ప్రతినిధులలో గుసగుసలు బయలుదేరాయి "బ్రిటను అర్థిమేటము యిచ్చిందట" అని. ఉపన్యాసకారోజిగూనా దానికి సరిపోయింది. యుద్ధము నేడోరేపో వస్తూంది. మనమింతవరకు నిస్సహాయులముగా ఉన్నాము ... యుద్ధవ్యతిరేక సంఘాలు విరివిగా స్థాపించాలి. ప్రతి స్థానికసంఘము యీ కార్యక్రమము కొరకై "యుద్ధప్రతికూల చందా" వసూలు చేయాలి. ప్రతినిధులలో ఆవేశం కలిగింది. మీటింగు ముందుకు సాగడం అసహనం అనిపించింది పైగా 8 గంటలు దాటిపోవుటచేత అధ్యక్షులు యీక్రింది యిదిమాటలతో సభ చాలించారు:

"విద్యార్థి సోదరులారా! అనుకున్న యుద్ధం వచ్చేసింది. బహుశా మనమీమోస్తరు గామళ్లీ సమావేశమగుటకు వీలుండక పోవచ్చును. కాని ఒక్కమాట. విద్యార్థి మహాసంగ్రామాన్ని అరికట్టడానికి అత్యద్భుతమైన పాత్ర నిర్వహించాలి. సంఘబల మింతటికన్నా వేయిరెట్లభివృద్ధి చేసుకోవాలి. ఇవే నా ఆశిస్సులు."

యుద్ధవ్యతిరేక పోరాటములో విద్యార్థుల పాత్రఏమిటి, పోలీసుల దౌర్జన్యము పెచ్చుపెరిగి సమావేశాలు, ఊరేగింపులు జరగనియ్యని పక్షమున ఎట్లు పోట్లాడాలి, సంఘబలమెట్లు వృద్ధిచేయాలి అనే సందేహాలు చాలామందికి కలిగాయి. ఆవేశంతో "విద్యార్థి సంఘాలకుజై" "యుద్ధ మరికట్టాలి" అని అరుస్తూ కాన్ఫరెన్సు పెండాలు బయటికి వచ్చారు.

ప్రపంచయుద్ధం ప్రస్తుత సమావేశాన్ని యింత కలవరపరచి. మధ్యలో పూర్తిచేసిందే అని ఆలోచిస్తూ నడిచాను బసకు. సమావేశము ముగిసింది.

[కార్యదర్శి నివేదిక, తీర్మానాలు వచ్చే సంచికలో.]

సంపుటం 2 నవశక్తి బుధవారం
సంచిక 38 (6-9-39)

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు), కంభంపాటి సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, తుమ్మల వెంకట రామయ్య.

ప్రపంచ యుద్ధము — మన కర్తవ్యము

ప్రపంచ సామ్రాజ్యయుద్ధము రెండవమారు ఆరంభమయింది. జర్మనీతో బ్రిటను ఫ్రాంసులు ఢీకొన్నాయి. యూరపులో, ప్రపంచములో పైచేయి జర్మనీదిగా ఉండాలా, లేక బ్రిటనుదిగా ఉండాలా అనే సమస్యపైనే యుద్ధము సాగుతూ ఉంది.

కాని బ్రిటిషుప్రభుత్వము, తాము "న్యాయము, శాంతి, స్వాతంత్ర్యాల"కోసం పోరాడుతూ ఉన్నామనీ, జర్మనీ ఆక్రమణల నెదుర్కొని చిన్నదేశాల స్వాతంత్ర్య రక్షణకోసం పోరాడుతూ ఉన్నామని బాకాలూదుతూ ఉన్నది.

ఈ యుద్ధము బ్రిటిషుప్రభుత్వము తన ఔన్నత్యమును కాపాడుకొనుటకుకోసం చేసేయుద్ధం గాని "న్యాయము, శాంతి, స్వాతంత్రాల"కోసము చేసే పోరాటము గాదని వేరొకచో రుజువుచేసి ఉన్నాము.

పోలండుయందు మన కెంత సానుభూతి ఉందో, బ్రిటిషుప్రభుత్వము యెడల మనకంతకంటె ఎన్నో రెట్లు ద్వేషముంది. ఏస్వాతంత్ర్యముకోసం నేడు పోలండు, మహాబలిష్ట జర్మనీ సామ్రాజ్య ప్రభుత్వముతో ఢీకొని పోరాడుతుందో, ఆ స్వాతంత్ర్యముకోసము మనము కూడ బ్రిటిషుసామ్రాజ్యముతో ఢీకొనక తప్పదు.

నిజంగా పోలండు స్వాతంత్ర్యముకోసమే బ్రిటీషు ప్రభుత్వము పోరాడుతూ ఉంటే, భారతీయ స్వాతంత్ర్యాన్ని అరికట్టకూడదు. పోలండునుండి జర్మనీసేనలు పూర్తిగా తిరిగి పోనంతకాలము పోలండు స్వాతంత్ర్యానికి భంగకరమని బ్రిటను తలచి జర్మనీతో సంప్రదింపులకు నిరాకరించింది. అట్లే భారత భూమిని ఆక్రమించుకొనియున్న బ్రిటిషు సైన్యము పూర్తిగా ఈ దేశమును వదిలిపెట్టి పోనంతకాలము మనకు స్వాతంత్ర్యము వచ్చినదనుకోవడము వెర్రితనము. భారతదేశముపై అధికారము చెలాయిస్తూ ఉన్న గవర్నర్లు, వైస్రాయిలు, ఇంగ్లీషు కలెక్టర్లు, ఇంగ్లీషు ఉద్యోగస్థులు, ఈ దేశములో నున్నంతకాలమూ, భారత దేశీయులకు కూడ లేని ప్రత్యేక సౌకర్యాలు, జీతాలు పొందుతూ ఉన్నంతకాలమూ, మనకు స్వాతంత్ర్యమున్నదనుకోవడము వెర్రితనము. మన రాజ్యాంగ విధానము నిర్ణయించే హక్కు బ్రిటిషు పార్లమెంటుకు ఉన్నంతకాలము, మన సైన్యాన్ని వారి సామ్రాజ్యమును బలపర్చుకోడానికి ఉపయోగించుకొనేటంతకాలము, ఇతర దేశాలతోటి మన సంబంధాలు మన కోసం బ్రిటిషు ప్రభుత్వము నిర్ణయించేటంతకాలము, మన పరిశ్రమలు, వ్యవసాయము, మన డబ్బు, మనపై వేసే పన్నులు వీనిపై అధికారము ఇంగ్లీషువారి చేతుల్లో(బ్రిటిషువారి చేతుల్లో)ఉండేటంతకాలము, మనకు స్వాతంత్ర్యము లేదు.

మరియొక పర్యాయము మన స్వాతంత్ర్యానికి అర్థము తెలియజేస్తున్నాము : 18 సంవత్సరములు నిండిన ప్రతి భారతీయ, స్త్రీకి, పురుషునికి ఓటు హక్కు ఉండాలి. వీరు తమ తరపున ప్రతినిధులను ఎన్నుకోవాలి. ఈ ప్రతినిధుల సభయే కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీ. ఈ సభ మనకెట్టి రాజ్యాంగ విధానముండవలసినదీ నిర్ణయించాలి. ఆ రాజ్యాంగ విధానములో:—

(1) బ్రిటిషు సైన్యానికి, బ్రిటిషు ఉద్యోగస్థులకు, గవర్నరు వైస్రాయిలకు ఈ దేశములో తావుండదు. వారి స్థానాన, ప్రజలచే ఎన్నుకోబడిన రాష్ట్రీయ అధ్యక్షులు, అఖిలభారత అధ్యక్షులు ఉంటారు. వీరు సర్వాధికారము గల మన పార్లమెంటు నిర్ణయాలకు బద్ధులై నడుచుకుంటారు.

(2) బ్రిటిషు సైన్యానికి బదులు, ప్రజలందరికీ ఆయుధ శిక్షణ నేర్పబడి, జాతీయ సైన్యము ఏర్పాటు చేయబడును.

(3) మన పార్లమెంటుకు ఆర్థికవిషయాలపై, పరిశ్రమలపై, విదేశీయ వ్యాపారముపై పూర్ణాధికారముండును.

(4) ఇతరదేశస్థులతోటి మన సంబంధాలను మన పార్లమెంటే నిర్ణయించును.

(5) మన రాజ్యాంగవిధానంలో ఎట్టి మార్పులు గావించాలన్నను, పూర్ణాధికారము మన పార్లమెంటుదే.

(6) బ్రిటిషుప్రభుత్వానికి పార్లమెంటుకూ మనపై నామమాత్రాధికారము కూడ ఉండదు.

స్వాతంత్ర్యమంటే అది. స్వాతంత్ర్యము ఐర్లండులో ఎక్కువ భాగానికి ఉండినా, కొంత భాగానికి ఇవ్వలేదని, ఐర్లండు అధ్యక్షుడు డివెలెరా తటస్థముగా ఉంటానని ప్రకటించాడు. మనకెట్టిస్వాతంత్ర్యమూ లేనపుడు పోలండుకు సాయము చేయబోవడము బ్రిటిషుప్రభుత్వానికి సాయముచేసి మనసంకెళ్ళను బిగించుకోవడమే.

మనకట్టి స్వాతంత్ర్యము వచ్చిన మరుక్షణము, పోలండుకు మనము చేయగల్గినంత సాయము చేస్తాము, కాని నేడు కాదు.

గాంధిజీ, తదితర దేశనాయకులు వైస్రాయితో సంప్రదించ సిమ్లాకువెళ్ళారు. పైన మేము నిర్వచించిన, స్వాతంత్ర్యాన్ని వైస్రాయి నేడే అమలులో పెట్ట బూని కాని వీరిని ఆహ్వానించాడనిమేనా వీరు వెళ్ళడము? కేవలము భ్రమ.

ఇదివరకు రాష్ట్రీయ మంత్రులకున్న కొద్ది అధికారాలను కూడ తొలగిస్తూ ఇంగ్లీషు పార్లమెంటు మూడు నిమిషాలలో క్రొత్త చట్టాన్ని ప్యాసు చేసింది. ఆచట్టము రాకపూర్వమే వైస్రాయి ఆర్డినెన్సు తరువాత ఆర్డినెన్సులు ఇప్పటికి ఆరు ప్రకటించాడు. అట్టి వైస్రాయి, అట్టి ఇంగ్లీషు ప్రభుత్వము, మనము కోరినస్వాతంత్ర్యాన్ని ఇస్తారనుకోవడములో అర్థము లేదు.

కొద్ది సంస్కరణలతో తృప్తిచెంది భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యము రాకపూర్వమే బ్రిటిషు ప్రభుత్వానికి సాయము చేయడానికి మన నాయకులు అంగీకరించకుందురని మేము కోరుచున్నాము. స్వాతంత్ర్యము కొద్ది కొద్దిగా వస్తుందనడము హాస్యాస్పదము. స్వాతంత్ర్యమునకు ఒక మెట్టు ముందుకు పోయామనుకోవడము వెర్రితనము. పూర్ణ స్వాతంత్ర్యము కానిదే అది స్వాతంత్ర్యముకాదు; అది బానిసతనము, మెరుగుపెట్టిన బానిసతనము కావచ్చు! ఇనుప సంకెళ్ళకు బదులు, బంగారు సంకెళ్ల కావచ్చు: కాని స్వాతంత్ర్యమే మాత్రము కాజాలదు.

కాంగ్రెసు తీర్మానాలు స్పష్టంగా మన కర్తవ్యము తెలియజేస్తున్నాయి. "సంపూర్ణ స్వాతంత్ర్యము మనకు వెంటనే కావాలి. దానికోసం ఫెడరేషనును భగ్నం చేయాలి. బ్రిటిషు ప్రభుత్వానికి యుద్ధములో సాయము చేకూడదు. బ్రిటిషు ప్రభుత్వం యుద్ధములో చిక్కుకొని ఉన్నప్పుడే మన స్వాతంత్ర్య పోరాటాన్ని ఆరంభించాలి, విజృంభింప చేయాలి.

ఈ స్పష్ట కర్తవ్యాన్ని మరచి, బ్రిటిషు ప్రభుత్వముతో రాజీ సంప్రదింపులకు దిగడము దేశాన్ని బ్రిటనుకు అమ్ముకోవడమే, దేశానికి తీరని నష్టం కలిగించడమే, క్షమింపరాని ద్రోహము చేయడమే. అట్టి ద్రోహమే జరిగితే, అట్టి దేశద్రోహులతో మనకెట్టి సంబంధము ఉండజాలదు. వారితో తుదివరకు మన శత్రుత్వము ప్రకటించక తప్పదు.

(మిగతా ప్రక్క పేజీలో)

బ్రిటిషు ప్రభుత్వము రాజీ సంప్రదింపులతో మనకు స్వాతంత్ర్యము యివ్వ దనుట ఎంత స్పష్టమో, నేటినుండి బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకముగా మనము సాగించు పోరాటమును కూడ అతి క్రూరముగా అణచివేయడానికి బ్రిటిషుప్రభుత్వం పూనుకొంటుందనుట కూడ అంత స్పష్టమే.

తనకు వ్యతిరేకముగా బహిరంగముగా ఎట్టి ప్రచారము, ఎట్టి ఆందోళన ఏపనిని కూడ బ్రిటిషు ప్రభుత్వము చేయనివ్వదు. బ్రిటిషు ప్రభుత్వాన్ని ఢీకొనడానికి రహస్యముగా పనిచేయక తప్పదు. రహస్యముగా పనిచేయడమంటే, నేడు వివిధ సంఘాలలో మనము చేస్తూ ఉన్న పనిని మానుకొని దాక్కోవడము కాదు. బహిరంగ ముగా ప్రజలలో కలసి మెలసి పనిచేసేవారు అరెస్టయ్యేకొలదీ, వారి స్థానాన్ని యిత రులు తీసుకోవాలి. ప్రజలలో ఉద్యమాన్ని నడపుటకు కావలసిన ఏర్పాట్లు చేయడానికి కొంతమంది రహస్యముగా ఉండక తప్పదు. పూర్వం 1933 ఆఖరులో గాంధీజీ రహస్య ఉద్యమాన్ని 'పాపం' అన్నాడు. కాని దానిని జవహర్లాల్ ఎదిరించి, రహ స్యముగా ఉండడము పాతకము గాదనీ, 'గుట్టు' (ప్రైవేసీ) అనీ అన్నాడు. వారు ప్రజలలో కలసి మెలసి తిరుగుతూ పనిచేయాలని ఉంటుంది. ప్రజాసంఘాల నన్నిం టిని నిషేధించనంతవరకు ఆసంఘాల ద్వారా పనిచేస్తూ ఉండాలి. వానిని నిషేధించ గానే మామూలుగా ప్రజల మధ్య తిరుగుతూ పని చేయాలి.

ఎక్కువ కాలము పనిచేయడానికి వీలుండేటట్లు తాము పనిని సాగించాల న్నాము. ఏ విధంగా ఇది సాధ్యమవుతుంది? బహిరంగ సభలు సాధ్యముకావు. కాని కబుర్లద్వారా సాధ్యమవుతుంది. మనము చేయదలచుకొన్న ప్రచారమంతా ఏ నల్గురో ముగ్గురో కూర్చొని కబుర్లు చెప్పుకుంటూ ఉన్నప్పుడు, బ్రిటిషు ప్రభు త్వము చేసే దారుణచర్యలను గూర్చి చెప్పాలి.

సైన్యములో చేరితే, ఏలా దారుణంగా చనిపోయేదీ, విషవాయువులచే ఏ విధంగా మాడ్చబడేదీ, యుద్ధంలో ఇప్పటికే ఎంతమంది చనిపోయిందీ ఇవన్నీ ప్రచారముగా కాక, కేవలము కబుర్లుగా చెప్పాలి. వదంతులుగా దేశమంతటా వ్యాపింపజేసి యుద్ధమన్న అసహ్యము, బ్రిటిషు సామ్రాజ్యవాదమన్న ద్వేషము కలిగించాలి. ఇంతమంది చనిపోవడము మన లాభాలు కోసముకాదు. మన స్వాతం త్ర్యము [illegible] సామ్రాజ్యముయొక్క లాభాల కోసమను భావము ప్రజలలో కలిగించాలి. సైన్యములో చేరడమంటే, ఇంగ్లీషు ధనవంతుల లాభము కోసం తమతోటి బీద జనులను కూలీల రైతులను బలియిచ్చుటయేనను అభిప్రాయం ప్రజలలో కల్గించాలి.

యుద్ధకాలములో బ్రిటిషు ప్రభుత్వానికి నష్టము, ఇబ్బంది కలుగజేయుటకు ఎన్ని అవకాశాలు ఉంటాయో వాని నన్నింటిని వినియోగించుకోవాలి.

1. పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంక్లు. ప్రభుత్వపు బ్యాంకులలో డిపాజిటు లున్నవారు డిపాజిటులు తీసివేసుకోవాలి. కొత్తగా ఎవరూ కట్టకూడదు.

2. ప్రభుత్వ ట్రెజరీనోట్లను. ప్రభుత్వముయొక్క సెక్యూరిటీలను ఎవరూ కొనకూడదు. ప్రభుత్వము కోరే ఋణాలకు ఎవరూ సహాయం చేయ కూడదు.

3. బ్రిటిషు బ్యాంకులు, బ్రిటిషు ఇన్స్యూరెన్సు కంపెనీలను పూర్తిగా బహి ష్కరించాలి.

4. బ్రిటిషు ప్రభుత్వము చేసే అప్పులను స్వరాజ్య ప్రభుత్వము చెల్లించదు. బ్రిటిషు ప్రభుత్వానికి అప్పు యిస్తే, ఇక దాని మీద ఆశ వదులుకోవలసినదే అని కూడ ప్రచారము చేయాలి. పైన గావించిన మూడు సూచనలు అవలంబించనిదే ప్రభుత్వానికి అప్పు దొరక్కుండా పోదు. పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులనుండి, బ్రిటిషు బ్యాంకులలో నుండి ప్రభుత్వము అప్పు తీసుకుంటుంది. కాన వానిని బహి ష్కరించక తప్పదు.

5. పన్నులు ఎంత ఆలశ్యముగా కట్టుటకు వీలుంటే అంత ఆలస్యముగా కట్టాలి. దీనివల్ల ప్రభుత్వానికి ముందుగా చేతికి డబ్బు రాకుండా అవస్థ పడుతుంది.

6. ప్రభుత్వానికి సరకులు, ముఖ్యముగా తిండిపదార్థాలు విదేశాలకు తీసి కొని పోకుండడానికి అమ్మకూడదు.

7. ప్రభుత్వానికి యుద్ధానికి కావలసిన పదార్థాలను అమ్మకూడదు. అమ్మినా చాలా విపరీతమైన ధరలకు గాని అమ్మరాదు.

8. యుద్ధము రాగానే ధరలు పెరుగుతాయి కాబట్టి ఫ్యాక్టరీ కూలీలకు ఎక్కువ జీతాలు వచ్చేటట్లు పనిచేయాలి. అవసరమయితే సమ్మెలు కూడ చేయిం చాలి. ఎక్కువ గంటలు పని చేయించడానికి పూనుకొంటే దానిని ఎదుర్కొవాలి. నిర్బంధముగా, జీతములు ఇవ్వక ప్రభుత్వము, ప్రభుత్వోద్యోగులు వెట్టి చేయించు కొనబోతే ఎదుర్కొవాలి.

9. రైతులకు పన్నులు తగ్గేటట్లు, నీటి వసతులు ఎక్కువ చేసేటట్లు ఆందోళన ఆరంభించాలి.

10. నిరుద్యోగులకు పని జూపించమనీ, లేకపోతే నిరుద్యోగభృతి ఇమ్మని ప్రభుత్వాన్ని వేధించాలి.

11. క్షామ పరిస్థితులు వచ్చినపుడు, ప్రజలకు తగు సహాయము చేసేటట్లు ఆందోళన తేవాలి.

12. బస్సు, మోటారుకార్ల డ్రయివర్లు, పనివారలలోను, రైల్వే, హార్బరు పనివారలలోను, యుద్ధ వ్యతిరేక భావాలు రేకెత్తించాలి. అలాగే యుద్ధ పరిశ్రమ లలో పనిచేసేవారిలో కూడ ప్రచారము సాగించాలి. వీరి అందరికీ ఎక్కువ సౌక ర్యాలు ఇచ్చేటట్లు ఆందోళన, పోరాటము సాగించాలి.

13. విద్యార్థులలో దేశభక్తిని ప్రబోధించాలి. బ్రిటిషు సామ్రాజ్యంపై అసహ్యత కల్గించాలి.

14. గౌరవ మేజిస్ట్రేటులుగాని, మరి యేయితర గౌరవ పదవులనుకూడ చేయకూడదు. జీతాలు తీసుకోకుండా పనిచేయడము బ్రిటిషు ప్రభుత్వానికి సాయము చేయడమే. ప్రభుత్వోద్యోగులు, ముఖ్యంగా చిన్న ఉద్యోగస్థులలో ఎక్కువ జీతాలు, ఎక్కువ సౌకర్యాలు కల్గించాలని ఆందోళన ఆరంభించాలి.

15. జీతాలిచ్చినా సేవలు కాష్టబుల్సుగా ఉండకూడదు.

16. ప్రతి డిపార్టుమెంటులోనూ, ఏ యే అవకాశముంటుందో చూచుకొని, ప్రభుత్వానికి ఇబ్బంది కల్గిస్తూనే పోవాలి.

ఈ పనులన్నీ చేసినంత మాత్రాన బ్రిటిషు ప్రభుత్వాన్ని ఈ దేశములో లేకుండా జేయజాలము. బ్రిటిషు ప్రభుత్వాన్ని లేకుండ జేయాలంటే రైల్వేలలోను, పరిశ్రమలన్నిటిలోను ఒకే పర్యాయము సర్వవ్యాపిత సమ్మె రావాలి. ఆ సమ్మెతో పాటు దేశమంతటా రైతులు, ప్రజలు పన్నులు ఎగవేయాలి. దానితో బయలుదేరు ప్రజా సంరంభముతో భారతీయ సైన్యముకూడ కలసి పోవాలి. అప్పుడు బ్రిటిషు సైన్యాన్ని ఈ దేశమునుంచి తరిమివేసి స్వాతంత్ర్యము సంపాదించగలము. ఆదశకు పైన చెప్పిన పనులన్నీ మెట్లు: ప్రజలను సంసిద్ధులజేయు సాధనాలు. వీనిని అవలంబించి, స్వాతంత్ర్యానికి అవసరమగు సర్వవ్యాపిత సమ్మె, పన్నుల నిరాకరణము దేశమంతటా ఒకే పర్యాయము జరిగేటట్లు చేయడానికి కావలసిన నిర్మాణమును ప్రజలు తయారు చేసుకోవాలి. అలా చేసుకోడానికి నేటినుండి ప్రజలు పూనుకుంటారని, దానికి మేము సూచించిన మార్గమవలంబిస్తారని ఆశిస్తున్నాము.

జాతీయ సమర వారం

అఖిల భారత తీవ్రవాద సమ్మేళన సంఘమువారి యాజమాన్యాన బెజవాడలో 31—8—39 మొదలు నేటివరకు "జాతీయసమరవారం" జయప్రదముగా జరిగి నది. పట్టణకాంగ్రెస్, సోషలిస్టుపార్టీ, ఫార్వర్డు బ్లాక్, ప్రెస్‌వర్కర్సు యూనియన్, యువజన సంఘం, గవర్నరుపేట—కొత్తపేట కార్మికసంఘముల యాజమాన్యాన ప్రతిరోజు సాయంకాలము బహిరంగసభలు జరిగాయి. రాజకీయ ఖైదీల విడుదలను కోరుటకై గాంధీపార్కులో జరిగిన సభకు శ్రీయుత వి. యల్. శాస్త్రిగారును, కార్మిక—కర్షకుల హక్కులను ప్రకటిస్తూ జరిపిన రెండవ రోజు సభకు ఎం.ఎస్.ఎం రైల్వే పనివారల సంఘానికి కార్యదర్శి అయిన శ్రీ సుబ్రహ్మణ్యము గారును, యుద్ధ వ్యతిరేక దినంనాడు మద్దుకూరు చంద్రశేఖరరావుగారును, ఫెడరేషన్ ప్రతి కూల దినంనాడు పేట బాపయ్యగారును, బ్రిటిష్ వస్తు బహిష్కార దినమునాడు కోట నాగభూషణంగారును, స్వదేశ సంస్థాన ప్రజా పోరాట దినోత్సవం రోజున పి. వి. ఆర్. గుప్తాగారును అధ్యక్షత వహించారు. ప్రతి సభలోను ఆయా రోజు యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన తీర్మానాలు ఎకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. తీర్మానాలు అఖిలభారత కాంగ్రెసు కమిటీ కార్యాలయానికీ, మద్రాసు మంత్రివర్గానికి పంపబడ్డాయి.

END OF ISSUE